**B**

**CCE RR/PR/ NSR/NSPR**
**Reduced Syllabus**

ಕರ್ನಾಟಕ ಶಾಲಾ ಪರೀಕ್ಷೆ ಮತ್ತು ಮೌಲ್ಯನಿರ್ಣಯ ಮಂಡಲಿ,
ಮಲ್ಲೇಶ್ವರಂ, ಬೆಂಗಳೂರು – 560 003

**KARNATAKA SCHOOL EXAMINATION AND ASSESSMENT BOARD,**
**MALLESHWARAM, BENGALURU – 560 003**

ಜೂನ್ 2024 ರ ಪರೀಕ್ಷೆ - 2

**JUNE 2024 EXAMINATION - 2**

ಮಾದರಿ ಉತ್ತರಗಳು

**MODEL ANSWERS**

ಸಂಕೇತ ಸಂಖ್ಯೆ : **04-L** CODE NO. : **04-L**

# ವಿಷಯ : ಪ್ರಥಮ ಭಾಷೆ — ತೆಲುಗು

# Subject : First Language — TELUGU

(ಶಾಲಾ ಪುನರಾವರ್ತಿತ ಅಭ್ಯರ್ಥಿ / ಖಾಸಗಿ ಪುನರಾವರ್ತಿತ ಅಭ್ಯರ್ಥಿ / ಎನ್.ಎಸ್.ಆರ್. / ಎನ್.ಎಸ್.ಪಿ.ಆರ್.)
(**Regular Repeater / Private Repeater / NSR / NSPR**)

ದಿನಾಂಕ : 14. 06. 2024 ] [ ಗರಿಷ್ಠ ಅಂಕಗಳು : 100

Date : 14. 06. 2024 ] [ Max. Marks : 100

| ప్రశ్నల సంఖ్య | ప్రశ్నానుసార మౌల్యమాపనం | అంకములు |
|---|---|---|
| **I.** | సరియైన జవాబును ఎన్నుకొని రాయడం : (ప్రతి జవాబుకు 1 మార్కు) | 6 × 1 = 6 |
| 1. | పరోపకారం — ఇది ఈ సంధియగును<br>(ఎ) సవర్ణదీర్ఘ సంధి (బి) గుణ సంధి<br>(సి) త్రిక సంధి (డి) యణాదేశ సంధి<br>*జవాబు :* (బి) గుణ సంధి | |

| ప్రశ్నల సంఖ్య | ప్రశ్నానుసార మౌల్యమాపనం | అంకములు |
|---|---|---|
| 2. | అరటికాయ, జామకాయ, గండెకాయ, మామిడికాయ ఇందలి గుంపుకు చెందని పదాన్ని గుర్తించండి<br>(ఎ) అరటికాయ (బి) మామిడికాయ<br>(సి) గండెకాయ (డి) జామకాయ<br>***జవాబు :*** (సి) గండెకాయ | |
| 3. | జమున — ఇది ఈ గణమగును<br>(ఎ) 'భ' గణం (బి) 'న' గణం<br>(సి) 'ర' గణం (డి) 'త' గణం<br>***జవాబు :*** (బి) 'న' గణం | |
| 4. | చదువు సంధ్యలు — ఇది ఈ సమాసమగును<br>(ఎ) ద్విగు సమాసం (బి) కర్మధారయ సమాసం<br>(సి) షష్ఠీతత్పురుష సమాసం (డి) ద్వంద్వ సమాసం<br>***జవాబు :*** (డి) ద్వంద్వ సమాసం | |
| 5. | కొరకున్, కై — ఇవి ఈ విభక్తికి చెందిన ప్రత్యయాలు<br>(ఎ) చతుర్థీ విభక్తి (బి) ద్వితీయా విభక్తి<br>(సి) తృతీయా విభక్తి (డి) పంచమీ విభక్తి<br>***జవాబు :*** (ఎ) చతుర్థీ విభక్తి | |
| 6. | రామాయణంలోని భాగాలను ఇలా పిలుస్తారు<br>(ఎ) పర్వములు (బి) కాండలు<br>(సి) సర్గలు (డి) స్కంధములు<br>***జవాబు :*** (బి) కాండలు | |
| **II.** | **కింది వాటికి పద సంబంధాలు : (ప్రతి జవాబుకు 1 మార్కు)** | **4 × 1 = 4** |
| 7. | య, వ, ర లు : యణ్ణులు :: క, చ, ట, త, ప లు : ................ .<br>***జవాబు :*** పరుషాలు | |
| 8. | ఈర్ష్య : ఈసు :: ఆజ్ఞ : ........................ .<br>***జవాబు :*** ఆన | |

| ప్రశ్నల సంఖ్య | ప్రశ్నానుసార మౌల్యమాపనం | అంకములు |
|---|---|---|
| 9. | పురోగతి = అభివృద్ధి :: మక్కువ = : ........................ . | |
| | **జవాబు :** ఇష్టం | |
| 10. | కష్టం × సుఖం :: సత్యం × : ........................ . | |
| | **జవాబు :** అసత్యం | |
| **III.** | **ఒక వాక్యములో జవాబులు రాయండి :** | **7 × 1 = 7** |
| 11. | మొట్టమొదటి భారతీయ విమానచోదకుడెవరు ? | |
| | **జవాబు :** | |
| | మొట్టమొదటి భారతీయ విమానచోదకుడు జె.ఆర్.డి. టాటా. | |
| 12. | కంబారగారికి జ్ఞానపీఠ ప్రశస్తి దేనికి లభించింది ? | |
| | **జవాబు :** | |
| | కంబారగారికి సమగ్ర కన్నడ సాహిత్య రచనలకు జ్ఞానపీఠ ప్రశస్తి లభించింది, | |
| 13. | పెద్దన బిరుదము ఏమిటి ? | |
| | **జవాబు :** | |
| | పెద్దన బిరుదము ఆంధ్ర కవితా పితామహుడు. | |
| 14. | కన్నడంలో సామెతను ఏమంటారు ? | |
| | **జవాబు :** | |
| | కన్నడంలో సామెతను గాదె లేదా నాణ్ణుడి అంటారు. | |
| 15. | తల్లిదండ్రుల సేవకొరకు తన జీవితాన్నే అంకితం చేసిన వ్యక్తి ఎవరు ? | |
| | **జవాబు :** | |
| | తల్లిదండ్రుల సేవకొరకు తన జీవితాన్నే అంకితం చేసిన వ్యక్తి శ్రవణకుమారుడు. | |
| 16. | కుంభకర్ణుడు దేనిపై వచ్చాడు ? | |
| | **జవాబు :** | |
| | కుంభకర్ణుడు గొప్ప ఒంటె పై వచ్చాడు. | |

| ప్రశ్నల సంఖ్య | ప్రశ్నానుసార మౌల్యమాపనం | అంకములు |
|---|---|---|
| 17. | పాండవాంగన ఎవరు ?<br>**జవాబు :**<br>పాండవాంగన ద్రౌపది. | |
| **IV.** | **మూడు లేదా నాలుగు వాక్యాలలో జవాబులు రాయండి :** | **10 × 2 = 20** |
| 18. | రైతుకు అన్నదాత అనే పేరు ఎలా తగి ఉంది ?<br>**జవాబు :**<br>రైతుకు కృషితో ప్రాణులు జీవం పోసుకుంటాయి. లోకాలు జీవించడానికి రైతు కష్టమే కారణం. రైతు కేవలం అన్నదాతయే కాదు, సాక్షాత్తు అన్నమే రైతు. అందువల్ల రైతుకు అన్నదాత అనే పేరు తగివుంది. | |
| 19. | చులకనైన వస్తువులేవి ?<br>**జవాబు :**<br>తామరతూడులోని దారం, గడ్డిపోచ, దూది, భూమిపై ఎగసిన ధూళి ఎంతో తేలిక అలాగే తల్లి లేని బిడడ్డన్నను చాలా తేలిక. | |
| 20. | ఈ లోకంలో పనికిరానివి ఏవి ?<br>**జవాబు :**<br>తనకు పనికిరాని ధనం, ముసలితనంలో పోషించని కొడుకు, సకాలంలో కురవని వర్షం, కష్ట సమయంలో ఆదుకోని బంధువు నిరుపయోగం. అవసరాని చేతికి చిక్కిన తృణమో, పణమో అదేగొప్పది. | |
| 21. | వజ్రనాభుడు ఎవరిపై దండెత్తాడు ? ఇతడు ఎవరి వల్ల వరాలు పొందాడు ?<br>**జవాబు :**<br>వజ్రనాభుడు ఇంద్రుని పై దండెత్తాడు. ఇతడు బ్రహ్మవల్ల వరాలు పొందాడు. | |

| ప్రశ్నల సంఖ్య | ప్రశ్నానుసార మౌల్యమాపనం | అంకములు |
|---|---|---|
| 22. | కల్పనా అమెరికాలో ఏయే విశ్వవిద్యాలయాలలో చదివింది ?<br>**జవాబు :**<br>1982 లో ఇంజనీరింగ్ విద్యాభ్యాసం పూర్తయిన పిమ్మట ఉన్నత విద్యార్జనకై అమెరికా వెళ్ళారు. 1984 లో అర్లింగ్‌టన్‌లోని టెక్సాస్ విశ్వవిద్యాలయం నుండి ఏరోస్పేస్ ఇంజనీరింగ్‌లో ఎం.ఎస్. డిగ్రీని, 1986 లో రెండవ ఎం.ఎస్. డిగ్రీని, 1988 లో బౌల్డర్‌లోని కొలరాడో విశ్వవిద్యాలయం నుండి పి.హెచ్.డి. డిగ్రీని పొందారు. | |
| 23. | కంబార ఎప్పుడు, ఎక్కడ జన్మించాడు ?<br>**జవాబు :**<br>కంబార బెళగావి జిల్లాలోని హుక్కేరి తాలూకాలోని ఘోడగేరి అనే కుగ్రామంలో 1937 వ సంవత్సరం జనవరి 2 వ తేదీన జన్మించారు. | |
| 24. | పాండవులు ధృతరాష్ట్రుని ఇంటిలో పెరగడానికి కారణం ఏమిటి ?<br>**జవాబు :**<br>ధర్మజాదులు చిన్నవారుగానున్నప్పుడే పాండుడు పరలోకగతుడైనాడు. ధృతరాష్ట్రుడు సోదరుని యందలి ఆదరాభిమానముల చేత పాండవులను తనయింటనే ఉంచుకొని, తన బిడ్డలతో సమానముగా ప్రేమించి పోషించుచు విద్యాబుద్ధులు నేర్పించుచున్నాడు. | |
| 25. | అరిస్టాటిల్ దేనికి ప్రఖ్యాతి చెందాడు ?<br>**జవాబు :**<br>ప్రపంచంలో ఎంతో మంది సామెతల్ని సేకరించి, సంకలనాలను ప్రచురించారు. గ్రీకు సామెతల్ని సేకరించిన అరిస్టాటిల్ ప్రపంచంలోనే మొట్టమొదటి శాస్త్రీయ సంకలనకారుడిగా ప్రఖ్యాతి చెందాడు. | |
| 26. | 'పెద్దలమాట చద్దిమూట' అని ఎందుకంటారు ?<br>**జవాబు :**<br>వృద్ధులైన తల్లిదండ్రులకు ఎంతో జీవితానుభవం ఉంటుంది. ఏ | |

| ప్రశ్నల సంఖ్య | ప్రశ్నానుసార మౌల్యమాపనం | అంకములు |
|---|---|---|
| | కష్టానికి ఎలా స్పందించాలి ? ఏ సమస్య ఎలా పరిష్కరించుకోవాలి? ఏపాటకు ఏ తాళం వేయాలి ? అనే సమస్త విషయాలు వారికి అనుభవైక వేద్యాలు. వారి సలహాలు, ఆదేశాలు ఎంతో విలువైనవి. అందుకే పెద్దల మాట చద్దిమూట అనే సామెత ప్రచురమైంది. | |
| 27. | సూరన కవితా లక్షణాలేవి ? | |
| | ***జవాబు :*** | |
| | నూత్నాతి నూత్నభావనా సంపన్నుడు. చిత్రకథాకథన పటుత్వము గల ప్రతిభాశాలి. చలువగలవెన్నెలలకు సౌరభమును, కప్పురపు పలుకులకు కోమలతయు, మందానిలమునకు మధురతయు కలిగిన నెంత ఆనందదాయకములో అట్లే సూరనపలుకులు నంత ముదావహములు. | |
| **V.** | **కవి కాలము, బిరుదము మరియు రచనలు రాయడం :** | **2 × 3 = 6** |
| | కవి, కాలం | 1 మార్కు |
| | బిరుదం | 1 మార్కు |
| | రచనలు | 1 మార్కు |
| | మొత్తం | 3 మార్కులు |
| 28. | ఎఱ్ఱాప్రెగ్గడ | |
| | ***జవాబు :*** | |
| | *కాలము :* 14 వ శతాబ్దమువాడు | |
| | *రచనలు :* రామాయణం, నృసింహపురాణం, హరివంశం మొదలైనవి. | |
| | *బిరుదులు :* శంభుదాసుడు, ప్రబంధ పరమేశ్వరుడు | |
| | *విశేషాంశాలు :* కవిత్రయంలో చివరివాడు, ప్రోలయవేమారెడ్డి ఆస్థానకవి. | |
| 29. | శ్రీ దీపాల పిచ్చయ్య శాస్త్రి | |
| | ***జవాబు :*** | |

<table>
<tr><th>ప్రశ్నల సంఖ్య</th><th>ప్రశ్నానుసార మౌల్యమాపనం</th><th>అంకములు</th></tr>
<tr><td></td><td>కాలము : ఆధునిక కవి<br>రచనలు : ద్రోణ ప్రశస్తి<br>విశేషాలు : సంస్కృతాంధ్రాలలో గొప్పపండితులు, కవిగా, విమర్శకులుగా ప్రసిద్ధులు.</td><td></td></tr>
<tr><td>VI.</td><td>పద్య పాదమునకు గణవిభజన చేసి, యతిని గుర్తించి ఏ పద్య పాదమో తెలుపుము :</td><td>1 × 3 = 3</td></tr>
<tr><td>30.</td><td>“ఇరులు నిశాసతీభుజములెక్కి శిరమ్మునకిక్కితారకా”<br>జవాబు :
<table>
<tr><td>న</td><td>జ</td><td>భ</td><td>జ</td><td>జ</td><td>జ</td><td>ర</td></tr>
<tr><td>I I I</td><td>I U I</td><td>U I I</td><td>I U I</td><td>I U I</td><td>I U I</td><td>U I U</td></tr>
<tr><td>ఇరులు</td><td>నిశాస</td><td>తీభుజ</td><td>ములెక్కి</td><td>శిరమ్ము</td><td>ననిక్కి</td><td>తారకా</td></tr>
</table>
లక్షణములు :<br>1) ఇది చంపకమాల వృత్తపద్యము.<br>2) ఈ పద్యంలో నాలుగు పాదాలుంటాయి.<br>3) ప్రతిపాదంలో న, జ, భ, జ, జ, జ, ర అనే గణాలుంటాయి.<br>4) 1-11 వ అక్షరానికి యతిస్థానం.<br>5) ప్రాస నియమము ఉంటుంది.<br>6) మొత్తం 21 అక్షరాలుంటాయి.</td><td></td></tr>
<tr><td>VII.</td><td>కింది వాక్యమునందలి అలంకారమును వివరించండి :</td><td>1 × 3 = 3</td></tr>
<tr><td>31.</td><td>జానకి కోకిల లాగా అందంగా పాడింది.<br>జవాబు :<br>1) ఉపమేయం : జానకి<br>2) ఉపమానం : కోకిల<br>3) ఉపమావాచకం : లాగా<br>4) సమానదర్మం : అందంగా పాడింది.<br>ఉపమానోపమేయములకు మనోహరమైన పోలికను వర్ణించి చెప్పుటవలన ఉపమాలంకారమగును.</td><td></td></tr>
</table>

| ప్రశ్నల సంఖ్య | ప్రశ్నానుసార మౌల్యమాపనం | అంకములు |
|---|---|---|
| **VIII.** | **ఏదేని ఒక సామెతను వివరించడం :** | **1 × 3 = 3** |
| 32. | కంచుమ్రోగునట్లు కనకంబు మ్రోగునా ?<br>**లేదా**<br>పేదవాని కోపం పెదవికి చేటు.<br>**జవాబు :** | |
| | సామెత విశిష్టతకు | 1 మార్కు |
| | ఉదాహరణకు | 1 మార్కు |
| | భాషాశైలికి | 1 మార్కు |
| | మొత్తం | 3 మార్కులు |
| **IX.** | **సందర్భములను వివరించండి :** | **6 × 3 = 18** |
| | కవి పరిచయం | 1 మార్కు |
| | సందర్భము | 1 మార్కు |
| | వివరణ | 1 మార్కు |
| | మొత్తం | 3 మార్కులు |
| 33. | సన్మాన వేదిక సంతాపవేదికగా మారింది.<br>**జవాబు :**<br>*పరిచయం :* పై వాక్యము 'కల్పనా చావ్లా' పాఠంలోనిది.<br>*సందర్భం :* కల్పనా చావ్లా గురించి పాఠకులకు తెలియజేయు సందర్భంలోనిది.<br>*వివరణ :* కెనడీ అంతరిక్షకేంద్రం చేరుకోవాల్సిన కొలంబియా ఆకాశంలోనే ముక్కలుముక్కలైంది. భూతలంపై అడుగు పెట్టే ఆ అంతరిక్షయాత్రకుల కోసం ఏర్పాటు చేసిన సన్మానవేదిక సంతాప వేదికగా మారిందని వివరణ. | |

| ప్రశ్నల సంఖ్య | ప్రశ్నానుసార మౌల్యమాపనం | అంకములు |
|---|---|---|
| 34. | ఈ సందర్భములోనే వారి సాహితీ జీవన స్రవంతి విస్తృతమైంది.<br>*జవాబు :*<br>*పరిచయం :* పై వాక్యం డా. చంద్రశేఖర కంబార పాఠంలోనిది.<br>*సందర్భం :* కంబారగారి సాహిత్య సేవను గురించి పాఠకులకు తెలుపుతున్న సందర్భంలోనిది.<br>*వివరణ :* కంబార స్వదేశం వచ్చి బెంగళూరు విశ్వవిద్యాలయంలో దాదాపు రెండున్నర దశాబ్దాల పాటు ఆచార్య పదవిని నిర్వహించారు. ఈ సందర్భంలోనే వారి సాహితీ జీవన స్రవంతి విస్తృతమైనదని వివరణ. | |
| 35. | దేశభాషలందు తెలుగు లెస్స అను నానుడి ఎరుగరా!<br>*జవాబు :*<br>*పరిచయం :* పై వాక్యమును అంతటి నరసింహం రచించిన భవనవిజయం పాఠంలోనిది.<br>*సందర్భం :* రాయలు అయ్యల రాజు రామభద్రునితో పలికిన సందర్భంలోనిది.<br>*వివరణ :* రామభద్ర కవితో రాయలు నాది తెలుగు దేశము. నేను తెలుగు వల్లభుడను. దేశభాషలందు తెలుగే లెస్సయను నానుడి ఎరుగరా అని అనెనని వివరణ. | |
| 36. | పటుదుష్టభాషల వర్జింపవలదు.<br>*జవాబు :*<br>*పరిచయం :* పై వాక్యాన్ని గోన బుద్ధారెడ్డి రంచించిన 'త్రిజటా స్వప్నం' పాఠంలోనిది.<br>*సందర్భం :* త్రిజట తన కల గురించి రాక్షసస్త్రీలకు తెలియజేయు సందర్భంలోనిది.<br>*వివరణ :* రావణుని మరణం, రఘురాముని విజయం ఏ విధంగా చూచినా జరగటం తథ్యం. అందువల్ల మీరు సీతమ్మను కఠినమైన మాటలతో బాధపెట్టకండి. తొలగిపొండి అని అనెనని వివరణ. | |

| ప్రశ్నల సంఖ్య | ప్రశ్నానుసార మౌల్యమాపనం | అంకములు |
|---|---|---|
| 37. | ఇంకేటి బ్రతుకు పోనాకు.<br>*జవాబు :*<br>*పరిచయం :* ఈ వాక్యము అనంతామాత్యుడు రచించిన 'వాత్సల్యం' పాఠంలోనిది.<br>*సందర్భం :* ఆవు తన దూడతో హితవచనాలు పలుకు సందర్భములోనిది.<br>*వివరణ :* తనను వదిలి పులి నోట బడటానికి వెళుతున్న తల్లిని చూసి చూడ 'అంబా' అని అరచి, అమ్మా! నీ వెక్కడికి పోతావు ? నన్ను వదిలి పులి నోట బడటానికి వెళ్తున్నావా! సరే ఇంక ఈ బ్రతుకెందుకు ? అని వాపోయెనని వివరణ. | |
| 38. | మీరెల్ల నా చేతిలోని వార చెప్పనేల ?<br>*జవాబు :*<br>*పరిచయం :* పై వాక్యము పింగళిసూరన రచించిన 'విన్నపం' పాఠంలోనిది.<br>*సందర్భం :* వజ్రనాభుని దౌష్ట్యాలను ఇంద్రుడు కృష్ణునికి విన్నవించుకొను సందర్భంలోనిది.<br>*వివరణ :* వజ్రనాభుడు ఇంద్రునితో ఓ ఇంద్రా! నీవు స్వర్గాధిపత్యం ఇవ్వనిచో ఇదిగో వీరంతా నా చేతిలోని మనుషులు. ఇప్పుడే నిన్ను చంపగలనని అనెనని వివరణ. | |
| **X.** | **పద్య సారాంశమును రాయడం :** | **1 × 4 = 4** |
| 39. | ఎద్దుల దోలెడు నెడ నీశ్వరుండు<br>విత్తనమ్ములు చల్లువేళ పద్మజుడు<br>పంటప్రోవును చేయుపట్ల శ్రీశుండు<br>మూర్తిత్రయా రూపమును గొంటివీవు! | |

| ప్రశ్నల సంఖ్య | ప్రశ్నానుసార మూల్యాంకనం | అంకములు |
|---|---|---|
| | **జవాబు :**<br>ఎద్దుల తోలెడి వేళ ఈశ్వర స్వరూపుడివి. విత్తనాలు చల్లునపుడు బ్రహ్మవు. పంటకుప్పలు వేయువేళ మహా విష్ణువు అయిన రైతు ఒక్కడే త్రిమూర్తుల రూపాలను పొందాడు. | |
| **XI.** | క్రింది పద్యమును పాదభంగం లేకుండా రాయండి : | **1 × 4 = 4** |
| | ప్రతి పాదమునకు | 1 మార్కు |
| | నాలుగు పాదములకు | 4 మార్కులు |
| 40. | ఆకాశంబును భూమియున్ ...................................<br>...................................................................<br>...................................................................<br>................................................ భక్తచింతామణీ!<br>**లేదా**<br>చదువదియెంత ................................................<br>...................................................................<br>...................................................................<br>............................ పుట్టగ నేర్చునటయ్య భాస్కరా!<br>**జవాబు :**<br>ఆకాశంబును భూమియున్ పుటలు రెండందెల్ల నీ శక్తియున్<br>నీ కారుణ్యము నీ మహత్వమును నీ నేర్పాదిగా నన్నియున్<br>నీకుజ్జల్ చదువంగ వ్రాసితివి తండ్రీ! భావ గర్భంబుగా<br>నాకేమర్థముగాదు నేర్పవె, యనంతా భక్తచింతామణీ!<br>**లేదా**<br>చదువదియెంత గల్గిన రసజ్ఞత యించుక చాలకున్న నా<br>చదువు నిరర్థకంబు గుణసంయుతు లెవ్వరు మెచ్చరెచ్చటం<br>బదునుగ మంచికూర నలపాకము చేసిననైననందు నిం<br>పొదవెడునుప్పు లేక రుచి పుట్టఁగ నేర్చునటయ్య భాస్కరా! | |

| ప్రశ్నల సంఖ్య | ప్రశ్నానుసార మూల్యమాపనం | అంకములు |
|---|---|---|
| XII. | ఎనిమిది లేదా పది వాక్యములలో జవాబులు రాయడం :<br>విషయానికి<br>భాషాశైలికి<br>మొత్తం | 2 × 4 = 8<br>3 మార్కులు<br>1 మార్కు<br>4 మార్కులు |
| 41. | ఆవుతన దూడకు చెప్పిన హితవచనాలేమిటి ?<br>***లేదా***<br>వాత్సల్యం పాఠ్యభాగ సారాంశాన్ని రాయండి.<br>***జవాబు :***<br>ఆవు మేత కోసం అడవికి వెళ్ళింది. పులికంట పడింది. పులి అనుమతితో ఆవు దూడకు పాలిచ్చుటకు వేగంగా పరిగెత్తుకుంటూ అరుస్తూ వెళ్ళింది. తన దూడ పాలు తాగుతున్నంత సేపూ కదలకుండా రాతి గోవులా నిలబడింది. తాను పులికి ఆహారమైతే తల్లిలేని బిడ్డగా ఎన్ని కష్టాల పాలవుతాడోనని ఆలోచించింది. ఆవు తన దూడకు కొన్ని హితవచనాలు పల్కింది.<br>తనకు మంచిమాటలు చెప్పే తన తల్లిని చూచి ఆ దూడ ఇలా అడిగింది. అమ్మా! ఎందుకు ఇలా మాట్లాడుతున్నావని ప్రశ్నించగా ఆవు ఇలా సమాధానమిచ్చింది.<br>తనను తన యజమాని ఎవరికి అమ్మలేదు. నేనే వెళుతున్నాను అని వివరంగా చెప్పడంతో దూడ భయపడింది. అంబా! అని అరిచింది. అమ్మా! నీ వెక్కడికి పోతావు ? నన్ను వదలి పులి నోట బడటానికి వెళ్తున్నావా ? సరే ఇంక ఈ బ్రతుకు ఎందుకని వాపోయింది. పుట్టాక చావు తప్పదు, వ్యర్థంగా ప్రాణం విడవడం కంటే సజ్జనులకు కీర్తిని తెచ్చే ఉపయోగం కలిగించే చావు మంచిది కదా! అని ఆవు చెబుతుంది. శోకమనే అగ్నిని తన | |

| ప్రశ్నల సంఖ్య | ప్రశ్నానుసార మూల్యాంకనం | అంకములు |
|---|---|---|
| | చల్లని మాటలు అనే వర్షంతో ఆర్పివేసి దానిని అక్కడనే ఉండేలా చేసి, వెంటనే పులి దగ్గరకు వెళ్ళింది. | |
| | ***లేదా*** | |
| | ఆవు మేతకోసం అడవికి వెళ్ళింది. అక్కడ పెద్ద పులికి దొరికి పోయింది. ఆ పులితో ఆవు నాకొక చిన్న దూడ ఉన్నది. దానికి పాలిచ్చి వెంటనే వస్తానని వేడుకొనగా, పులి ఆవుకు అనుమతి ఇచ్చి పంపింది. ఆ ఆవు వేగంగా పరుగెత్తుకొచ్చి తన దూడకు పాలు ఇస్తూ ఈ విధంగా కొన్ని హితవచనాలు పలికింది. | |
| | ఓ నాయనా! నిన్ను కని ఇన్ని దినాలుగా పాలిచ్చి పెంచాను. నీకు, నాకు ఋణం తీరిపోయింది. ఇకపై నన్నెప్పుడూ గుర్తుకు తెచ్చుకోవద్దు, నాపై ఆశలు వదులు కొమ్మన్నది. | |
| | పొలంలో ఒంటరిగా తిరగాడవద్దు. ఇంటికి తొందరగా రమ్ము. పొడిచే గోవుల వెంబడిపోవద్దు. గుంపులో దూరి కలబడవద్దు. నూతుల దరులలోను, లోతైన చోట్ల, ఎంత లేతగడ్డి ఉన్నా, ఆశతో దాన్ని మేయడానికి వెళ్ళవద్దు. అపాయకరమైన జీవులున్న నీటిని తాగటానికి వెళ్ళవద్దు. తామర తూడులోని దారం, గడ్డిపోచ, దూది, భూమిపై ఎగిసిన ధూళి ఎంతో తేలికని దూడకు ఆవు హితవచనాలు చెప్పింది. | |
| 42. | అదృష్టవంతులకు ఆపదలు సంపదలుగనే పరిణమించును కదా! దీనిని వివరించండి. | |
| | ***లేదా*** | |
| | కౌరవ పాండవుల మధ్య కలహానికి దారి తీసిన పరిస్థితులను వివరించండి. | |
| | ***జవాబు :*** | |
| | గంగలో పడిన భీముడు నాగలోకము చేరినాడు. అక్కడ కొన్ని విషనాగులు భీముని కాటువేసినవి. ఆ కాటు వలన నతని యుదరగోళములోని విషము విరిగి పోయినది. భీముడు బంధములు ద్రెంపుకొన్నాడు. ఇంతలో ఆర్యకుడును నాగముఖ్యుడచటికి వచ్చినాడు. అతడు కుంతీ తండ్రియైన | |

| ప్రశ్నల సంఖ్య | ప్రశ్నానుసార మౌల్యమాపనం | అంకములు |
|---|---|---|

శూరసేనుని తాత. అతడు భీమునెక్కువగానాదరించి సర్వవిషహరమును, బలకరమునునైన రసమొకటియిచ్చి, త్రావించినాడు. నాగరాజైన వాసుకి భీమునకు రత్నరాసులు బహుమతిగా నొసగి పంపించినాడు.

భీముడు సుఖముగా నిల్లు చేరుకొని జరిగిన కథయంతయునన్నకు చెప్పినాడు. యుధిష్ఠిరుడీ సంగతి యెవరికిని తెలుపవలదన్నాడు. భీముడార్యకదత్త రసమహిమ చేత నాగాయుత బలుడైనాడు. దుర్యోధనుడు చేసిన మహాపకారము మరుత్సుతునకీ విధముగా మహోపకారమైనది. అదృష్టవంతుల కాపదలును సంపదలుగానే పరిణమించును.

***లేదా***

పాండు కుమారులు మంచి తెలివి తేటలు గలవారు. సహజముగనే వినీతులు. పైగా తండ్రియండ తప్పిన వారగుట చేతను, ఉన్నది పరగృహముగావున అణగి, మణగి మెలగుచు తాతగారికిని, పెదతండ్రిగారికిని, దక్కిన పెద్దలకు విధేయులై, చుట్టాలకు తలలో నాల్కలై అందరి మన్ననలకును భాజనములైనారు.

దుర్యోధనాదులకది యొప్పలేదు. వారు 'మహారాజు బిడ్డల'మన్న దిమాకు గలవారు. అందువలన పెద్ద పిన్నయంతరవులను అంతగా పాటించువారుగారు. వారికి పాండవులు జ్ఞాతులు కదా! జ్ఞాతిత్వమే విరోధి హేతువు అయి ఉండగా పైపెచ్చువారు తమయింట తమకంటె మిన్నగా మన్ననలందుచున్నారు. అదియెట్లు సహ్యమగును ? గతిమాలి మాపంచనబడియున్న యీ నిర్భాగ్యులకింత మన్ననయా ? అన్న భావము కౌరవుల కేర్పడినది. దానికి తోడు చదువు సంధ్యలయందును. సాము గరిడీల యందును తమకంటె వారు మేలు చేయిగా మెట్టుకు మెట్టు ఎక్కిపోవుచుండుట మరింత కలహమునకు కారణములయ్యాయి.

| ప్రశ్నల సంఖ్య | ప్రశ్నానుసార మౌల్యమాపనం | అంకములు |
| --- | --- | --- |
| **XIII.** | అపరిచిత గద్య ప్రశ్నలకు జవాబులు రాయడం : (ప్రతి జవాబుకు **2** మార్కులు) | **1 × 4 = 4**<br>**( 2 × 2 = 4 )** |
| 43. | అమరావతి అద్భుతమైన శిల్పకళలకు కాణాచి. అశోకుడు నిర్మించిన మహా బౌద్ధస్తూపానికి ఆచార్య నాగార్జునుడు మహా ప్రాకారాన్ని నిర్మించాడు. క్రీ.శ. 1779 లో మద్రాసు ప్రెసిడెన్సీలో సర్వేయర్‌గా పని చేసిన కల్నల్ కాలిన్ మెకంజీ అమరావతి శివారు ప్రాంతంలో ఉన్న 'దీపాలదిన్నె' అని పిలిచే మట్టిదిబ్బ దగ్గర చెల్లాచెదురుగా పడి ఉన్న అద్భుత శిల్పసంపదను గుర్తించారు. అమరావతి స్తూపం సమున్నత దశలో ఉన్నప్పుడు ఇక్కడి బౌద్ధభిక్షువులు ప్రతిరోజూ ఇక్కడ వేలాదిగా దీపాలను వెలిగించేవారట. అందువల్ల ఈ ప్రదేశానికి 'దీపాలదిన్నె' అనే పేరు వచ్చింది. బుద్ధుడి జీవిత ఘట్టాలను శిల్పాలుగా మలచడానికి వితరణ చేసిన వారి పేర్లు శాసనాల్లో లిఖించారు. ఒక చర్మకారుడు పూర్ణకుంభ శిల్పాన్ని తన వంతుగా దీపాలదిన్నెపై చెక్కించాడు. అనాదరణకు గురైన ఆ శిల్పసంపద అతడిని ఆకర్షించింది. ఈ శిల్ప సంపద గురించి అతను ఆంగ్లప్రభుత్వానికి తెలియజేశాడు.<br>*ప్రశ్నలు :*<br>అ) 'దీపాలదిన్నె' అని ఏ ప్రదేశాన్ని పిలుస్తారు ?<br>ఆ) అమరావతిలోని అద్భుత శిల్ప సంపదను గర్తించినది ఎవరు ? ఎప్పుడు ?<br>***జవాబు :***<br>అ) అమరావతి స్తూపం సమున్నత దశలో ఉన్నప్పుడు అక్కడి బౌద్ధభిక్షువులు ప్రతిరోజూ అక్కడ వేలాదిగా దీపాలను వెలిగించేవారట. అందువల్ల ఆ ప్రదేశానికి 'దీపాలదిన్నె' అనే పిలుస్తారు.<br>ఆ) క్రీ.శ. 1779 లో మద్రాసు ప్రెసిడెన్సీలో సర్వేయర్‌గా పని | |

| ప్రశ్నల సంఖ్య | ప్రశ్నానుసార మౌల్యమాపనం | | అంకములు |
|---|---|---|---|
| | చేసిన కల్నల్ కాలిన్ మెకంజీ అమరావతి శివారు ప్రాంతంలో చెల్లా చదురుగా పడి ఉన్న అద్భుత శిల్పసంపదను గుర్తించాడు. | | |
| **XIV.** | ***ఒకదానికి లేఖ రాయడం :*** | | **1 × 5 = 5** |
| 44. | విద్యుత్‌కొరతను నివారించమని విద్యుత్‌శాఖాధికారికి ఒక లేఖ వ్రాయుము.<br>***లేదా***<br>మీ పాఠశాలలో జరిగిన గణతంత్ర దినోత్సవ వేడుకలను వివరిస్తూ నీ మిత్రునికి లేఖ వ్రాయుము.<br>***జవాబు :*** | | |
| | | స్థలం, తేది, సంబోధన | 1 మార్కు |
| | | విషయానికి | 2 మార్కులు |
| | | ముగింపు | 1 మార్కు |
| | | చిరునామ | 1 మార్కు |
| | | మొత్తం | 5 మార్కులు |
| **XV.** | ***ఒక వ్యాసమును రాయడం :*** | | **1 × 5 = 5** |
| 45. | విద్యార్థులు – సంఘసేవ<br>***లేదా***<br>జాతీయ సమైక్యత<br>***జవాబు :*** | | |
| | | ఉపోద్ఘాతము | 1 మార్కు |
| | | విషయానికి | 3 మార్కులు |
| | | ముగింపు | 1 మార్కు |
| | | మొత్తం | 5 మార్కులు |